17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 11 సెప్టెంబర్ 2024 | పేజీలు 12

## "సేవలో" ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

### బండారు నారాయణస్వామి ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు

**దాదాపు 1,000 మందికి నిత్యవసర సరుకులు అందజేత**

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : గన్నవరం నియోజకవర్గంలోని అంబాపురం గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతంలో నిరాశ్రయులైన వరద బాధితులకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సొంత ట్రస్ట్ నారాయణస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.అంతే కాకుండా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఒక నెల జీతాన్ని

మిగతా 4లో





## విజయవాడలో వరద బాధితులకు అండగా దగ్గుపాటి సైన్యం

**బాధితులకు కూరగాయలు, నిత్యావసరాలు అందించిన దగ్గుపాటి**

**ఎమ్మెల్యే దగ్గుపాటి సాయంపై బాధితుల కృతజ్ఞతలు**

**బాధితులు పూర్తి స్థాయిలో కోలుకునే వరకు సాయం అందిస్తాం**

**ప్రభుత్వ సాయంపై బాధితుల హర్షం**

అనంతపురం విద్య మేజర్ న్యూస్

అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సైన్యం విజయవాడ బాధితులకు అండగా నిలిచింది. కష్ట సమయంలో బాధితుల్ని ఆదుకునేందుకు దగ్గుపాటి టీం ముందుకు కదిలింది. 60టన్నుల కూరగాయలు, నిత్యవసరాలను తీసుకెళ్లి అక్కడ స్వయంగా బాధితులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అందించారు.

04

## సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూ వద్దనున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోని సిటీ స్కాన్, పారామెడికల్ విభాగం, కంప్యూటర్ గది, వైద్యుల గది, కన్సోల్ గది, సిఎస్ఎస్డి, ప్రయోగశాల, రక్తనిధి, పరిపాలన విభాగం, అత్యవసర చికిత్స గది, కాత్ లాబ్, ఐసియు, కార్డియాలజీ విభాగం, నాడీ శస్త్ర చికిత్స విభాగం, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, సెమినార్ హాల్, మూత్ర వ్యాధుల శస్త్ర చికిత్స, జీర్ణ కోశ శస్త్ర చికిత్స విభాగం, తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రోగుల కుటుంబ సభ్యులతో వైద్య సేవలపై జిల్లా కలెక్టర్



ఆరా తీశారు. వైద్య సేవలు బాగున్నాయా, తాగునీరు అందిస్తున్నారా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకోగా, వైద్య సేవలు బాగా అందిస్తున్నారని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలను రోగులకు అందించాలని సూచించారు. రోగుల కుటుంబ సభ్యులకు భోజనం ఏర్పాటు చేయాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బంది, నర్సింగ్ స్టాఫ్ ఖాళీలు ఉంటే వారి నియామకానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలు

మిగతా 2లో



## గార్లదిన్నె పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషను మరియు సిబ్బంది క్వార్టర్స్ పరిసరాలను ఎస్పీ జగదీష్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్లలో తరుచు నమోదవుతున్న నేరాలు గురించి ఎస్సై గౌస్ ని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్‌ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్ లు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, రోడ్డు భద్రత నియమాలను యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రౌడీ షీటర్స్, చెడునడత కలిగిన

మిగతా 2లో



## సాధనలో చెమటోడ్చిన ఆటగాళ్ళు..

### 12 నుంచి నుంచి రెండు మైదానాల్లో టోర్నమెంట్..

**ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్..**

అనంతపురం విద్య మేజర్ న్యూస్

దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ కోసం ఇండియా ఏ,బీ,సీ,డీ టీమ్ సభ్యులు జోరుగా సాధన కొనసాగించారు. మంగళవారం స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఇండియా – ఏ జట్టుకు చెందిన మయాంక్ అగర్వాల్, రియాన్ పరాగ్, ఎస్.కె.రషీద్, తిలక్ వర్మ, శివందుబేతో పాటు మిగతా సభ్యులు, ఇండియా – బి జట్టుకు చెందిన అభిమన్యు

మిగతా 02 ▸▸

## ఆల్ స్పైస్ మెడిసినల్ మొక్కల పంపిణీ



### డిస్కవర్ అనంతపురం, గ్రీన్ ఆర్మీ నేతృత్వంలో కార్యక్రమం

అనంతపురం మేజర్ న్యూస్ :

నగరంలోని సాయి నగర్ ఏడవ క్రాస్ లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఆల్ స్పైస్ మెడిసినల్ మొక్కలను పంపిణీ చేశారు. అనంతపురం నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ గ్రీన్ ఆర్మీ, డిస్కవర్ అనంతపురం నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డిస్కవర్ అనంతపురం నేతృత్వంలో అనంతపురం నగరంలోని పలు కాలనీలు పాఠశాలల్లో పండ్ల మొక్కలు ఔషధ మొక్కలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ప్రత్యేకంగా మెడిసినల్ మొక్కలను గ్రీన్ ఆర్మీ నేతృత్వంలో అందజేశారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన కొనియాడారు. ఇటీవల జిల్లా కలెక్టర్ హరిత అనంతకు శ్రీకారం చుట్టి తమ తోడ్పాటుతో మరిన్ని మొక్కలను జిల్లాలో నాటేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

## పెనుకొండలో భారీ ఎత్తున రోడ్ల నిర్మాణాలు

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**రూ.23.31కోట్లు... 41.50 కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం**

**ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరైనట్లు వెల్లడి**

పెనుకొండ, మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టబడుతూ, నియోజక వర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ నేపథ్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెనుకొండ నియోజక వర్గంలో

03





## మహాలయ పూర్ణిమ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌ను మార్పు చేయాలి.. ఫ్యాప్టో

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ నెల 18 వ తేదీన స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ను మహాలయ పౌర్ణమి సందర్భంగా ఇంకొక రోజుకు మార్పు చేయాలని ఇంచార్జ్ డీఈవో కృష్ణయ్య కి ఫ్యాప్టో అనంతపురం తరుపున మంగళవారం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ ఎస్. సిరాజుద్దీన్, సెక్రెటరీ జనరల్ లింగమూర్తి,డిప్యూటీ సెక్రటరీ రమణారెడ్డి లింగమయ్య, నాయకులు రామాంజనేయులు సూర్యుడు వెంకటరమణ గోరంట్ల శ్రీనివాసులు రవీంద్ర శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గార్లదిన్నె పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

▸▸ మొదటి పేజీ తరువాయి

వ్యక్తుల వివరాలు తెలుసుకుని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. వారు నిర్వహిస్తున్న విధులు గూర్చి ఆరా తీశారు. ఈనెల 14 న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాజీపడదగ్గ కేసులను ఇరు పార్టీలకు కౌన్సిలింగ్ చేసి స్వచ్ఛందంగా రాజీ పడేలా చేసి తద్వారా కేసులు తగ్గించాలన్నారు. రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులను మరియు చట్ట పరిధిలో రాజీపడే అవకాశం ఉన్న కేసులన్నింటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహించిన సమయంలో పామిడి సి.ఐ యుగంధర్, గార్లదిన్నె ఎస్సై గౌస్ బాషా పాల్గొన్నారు.

## సాధనలో చెమటోడ్చిన ఆటగాళ్ళు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈశ్వరన్, రింకూ సింగ్, నవదీప్ సైనీ, వాషింట్టన్ సుందర్, ముఖేష్ తది తరు లతో పాటు ఇండియా-సీ,డీ జట్టుకు చెందిన ఆటగాళ్లు ప్రాక్టీసు చేశారు. మైదానంలో కసరత్తు చేసిన తర్వాత.. నెట్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ చేశారు.

### 12 నుంచి రెండు మైదానాల్లో మ్యాచ్..

రెండో రౌండ్ పోటీలు ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. టీమ్-ఏ, టీమ్-డీ జట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లోని ఏ గ్రౌండ్‌లో, అదేవిధంగా టీమ్- బీ, టీమ్ - సీ జట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లోని బీ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. తర్వాత మూడో రౌండ్ పోటీలు ఈ నెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

**ఏర్పాట్ల పరిశీలన..** రెండో రౌండ్ పోటీలు రెండు మైదానాల్లో నిర్వహిం చనున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన స్టేడియాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అందుకు అవసరమైన సహకారం అందించాలని ఆయన పోలీసులకు సూచించారు. మ్యాచ్ ప్రశాంతంగా నిర్వహించేం దుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బీసీసీఐ మేనేజర్ అమిత్ సిద్దేశ్వర్, ఏసీఏ మహిళా క్రికెట్ వింగ్ ఆపరేషన్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి, ఏసీఏ లాజిస్టిక్ మేనేజర్ గౌరీ శంకర్, అడ్మిన్ మేనేజర్ ఆదిత్య వర్మ, రాహుల్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.

## మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ కు క్రీడాకారుల ఎంపిక





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ కు క్రీడాకారులను ఎంపిక చేయడానికి పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో, చెస్, యోగ అథ్లెటిక్స్ వీటికి మాత్రమే పోటీలు నిర్వహించడం జరుగుతుందని అండర్ 14 విభాగంలో గేమ్స్ లో పాల్గొన్న వారు 2011 సంవత్సరం తర్వాత పుట్టిన వారే అయి ఉండవలెను, అలాగే అండర్ 17 విభాగంలో పోటీలలో పాల్గొనేవారు 2008 సంవత్సరం తర్వాత పుట్టిన వారు పాల్గొనాలని తెలిపారు. బెలుగుప్ప మండలంలోని పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో తప్పకుండా పాల్గొనవలసి ఉంటుందని, మండలంలో ఎంపికైనటువంటి క్రీడాకారులు ఈ నెల 17వ తేదీ ఉరవకొండ నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు విద్యార్థుల యొక్క డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు.

## పివికేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి 10 ఏళ్ల అటానమస్ స్టేటస్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పివి కేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ఏకంగా 10 సంవత్సరాల పాటు అటానమస్ స్టేటస్ లభించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పల్లె కిశోర్ మాట్లాడుతూ.. పీవీకేకే ఐటీ ఇప్పటికే ఎన్ బీఏ , నాక్ గుర్తింపు పొందింది. ఇది విద్యార్థులు, అధ్యాపకుల కృషి ఫలితం. ఈ గొప్ప విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తునానన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయ స్థాయికి కూడా ఎదగడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇక విద్యార్థులు, స్టాఫ్‌కి పల్లె కిశోర్ కొన్ని విలువైన సూచనలు కూడా చేశారు. విద్యార్థులు తమ అధ్యయనంలో నైపుణ్యాల పెంపు, పరిశోధన రంగంలో భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, చదువుతో పాటు వ్యక్తిగత ఎదుగుదల, సృజనాత్మకతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చైర్మన్ పల్లె కిశోర్ కళాశాల భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల గురించి మాట్లాడుతూ, రాబోయే సంవత్సరాల్లో పీవీకేకే ఐటీ మరింత గొప్ప మరింత విద్యా సంస్థగా ఎదగడం,



పరిశోధన కేంద్రాల స్థాపన, పరిశ్రమలతో భాగస్వామ్యాలు, కొత్త కోర్సుల ఆవిష్కరణలతో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడానికి కళాశాల కృషి చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డా.పల్లె రఘునాథ రెడ్డి, కోశాధికారి పల్లె సింధూర, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతి నిధి శ్రీకాంత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, ఏ ఓ డా. మనోహర్ రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ డా.వైభవ్, శ్రీ బాలాజీ పీజీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా.సుబ్బారావు, డా.మన్మదేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యంగా యువత హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, లైంగికంగా సంక్రమించే అంటూ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించడం అవసరమని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ డి. వి నాగరాజు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం పర్యవేక్షణలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైల్డ్ పండు ఇండియా వర్కర్ డి. వి నాగరాజు మాట్లాడుతూ మీకు తెలుసా కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి, ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే అంటూ వ్యాధుల గురించి పూర్తి సమాచారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇంటెన్సీ ఫైడ్ ప్రచార కార్యక్రమాన్ని మీకు తెలుసా అన్న నినాదంతో ఏపీ శాక్స్ చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా రాదు, ఒకవేళ హెచ్ఐవి పాజిటివ్ అయితే ఏ ఆర్ టి మందులు తీసుకొని ఈ వైరస్ నుంచి పూర్తిగా కోలుకొని ప్రాణాల మీద ఒక రాకుండా కాపాడుకోవచ్చని గుర్తు చేశారు. యువత ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చెడు సావాసం, చెడు మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండి, అలాంటి వ్యాధుల బారిన పడకుండా తమ జీవితాన్ని కాపాడుకోవాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారిపట్ల ప్రేమతో కలిసి మెలిసి జీవించాలని, వారి పట్ల వివక్షత చూపరాదని తెలిపారు. అదేవిధంగా క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ వ్యాధి లక్షణాలు తెలియజేశారు. క్షయ వ్యాధి రాకుండా పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ శంకర్, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి

తొందరగా వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ ను వేరు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటె ండెంట్ డా.వెంకటేశ్వరరావు, సూపర్ స్పెషాలిటీ సూపరింటెండెంట్ డా.సుబ్రహ్మణ్యం, అనస్థీషియా హెచ్ఓడి నవీన్, కార్డియాలజీ ఆర్ఎంవో సుభాష్ చంద్రబోస్, ఎమ్మెస్ఐడిసి ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ లు, రోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ పరిశీలించిన డిఎం అండ్ హెచ్ఓ

### త్వరలోనే స్కానింగ్ పరీక్షలు ప్రారంభిస్తాం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ వైద్యశాలను డిఎం అండ్ హెచ్ఓ ఈ.బి దేవి మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గర్భిని స్త్రీల కోసం అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు చేయుటకు బెలుగుప్ప పిహెచ్సికి స్కానింగ్ మిషన్ మంజూరు చేయడం జరిగిందని, కానీ ప్రభుత్వ వైద్యశాలలో మిషన్ ప్రారంభించడానికి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించి కలెక్టర్లకు నివేదిక పంపించడం జరుగుతుందని కలెక్టర్ పర్మిషన్ వచ్చిన వెంటనే అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ పరీక్షలు మొదలు పెడతామని తెలిపారు అంతేగాక వచ్చిన పేషెంట్లకు డాక్టర్లు సక్రమంగా వైద్య సేవలు నిర్వహించి రోగులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. పేషెంట్లు కు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, కావున రోగులు ప్రభుత్వ వైద్యశాలలోనే వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, మందులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు అనంతరం కోటి 20 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మంత్రులు చేత నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎంఒ లు త్యాగరాజ, గంగాధర, వేమారెడ్డి, డాక్టర్ కార్తీక్ కుమార్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ లోకేష్, సూపర్వైజర్ వెంకటరమణ, ఎం పి హెచ్ ఓ విజయ్ కుమార్ వసంత తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితుల కోసం మాస్టారు సాయం అమోఘం

### ఆగస్టు నెల జీతం రూ.66,245 ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు అందజేత

### మాస్టారు బద్దే నాయక్ సాయం మరువలేనిది అంటూ ఎమ్మెల్యే ప్రశంసలు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల కోసం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సాయం అమోఘం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రస్సించారు. మంగళవారం ప్రజా వేదిక వద్ద తమ వంతు సాయం అన్న నినాదం తో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపు నివ్వడంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తన వంతు సాయం అందించేందుకు నిన్నటి రోజు తన నెల జీతం వరద బాధితుల కోసం ప్రకటించారు.ముందుగా నెల జీతం రూ.66,245ల చెక్కును ఎమ్మెల్యే కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మా ప్రాంతం మాస్టారు బద్దే నాయక్ సాయం నేను మరువలేను అని, ఎవరికీ ఏ కష్టం వచ్చినా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో సాయం చేస్తుంటారని, అయితే విజయవాడ లో వరద బాధితుల కోసం తన వంతు సాయంగా నేను సాయం చేస్తా అని ముందుకొచ్చి సాయం చేయడం చాలా ప్రశంసనీయమన్నారు. అనంతరం బద్దే నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపు మేరకు తాను సాయం చేయాలనుకున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయి, అబ్దుల్, మహాలింగ తదితరులు హాజరయ్యారు.

# స్టాఫ్ నర్స్ లను వెంటనే రెగ్యులర్ చేయాలి

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుల ఆందోళన

### విధులను బహిష్కరించి మానవహారంతో నిరసన

### ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆందోళన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయకుండా.. కొత్తగా రిక్రూట్ మెంట్ చేపట్టడంపై స్టాఫ్ నర్సులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆసుపత్రి ఆవరణ లో వారు మానవహారం నిర్వహించారు. ఇవాళ ఇదే అంశంపై ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో విధులు బహిష్కరించి నిరసనకు దిగారు. తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 115 ద్వారా తమకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ అసోషియేషన్ నాయకురాలు శ్రీదేవి, కళావతి మాట్లాడుతూ గత 15, 16 సంవత్సరాల నుంచి రెగ్యూలర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా.. తమ పట్ల చిన్న చూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10వేల మంది బోధన ఆసుపత్రాలలో డి.యస్.సి ద్వారా, రోస్టర్ పాయింట్ ఆధారంగా మెరిట్ లో ఎంపికయ్యామన్నారు. గత 10 సంవత్సరాలుగా అన్ని రకాల సూపర్ స్పెషలిటీ, కోవిడ్ -19 వంటి విధులు అతి తక్కువ వేతనంతో ఎటువంటి అలవెన్స్ లు లేకుండా పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా తమను పట్టించుకోవడం లేదని, జీవో నెంబర్ 115 ని రద్దు చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ బాధల్ని అర్థం చేసుకుని ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని విజ్ఞప్తి చేశారు... శ్రీదేవి, మానస, శ్రీలక్ష్మి ప్రవీణ, మాధవి, మణికంఠ, నారాయణమ్మ శోభ,నీలిమ ప్రసన్న, మిగిలిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ అందరూ పాల్గొన్నారు.



## బాధితులకు ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆర్థిక సాయం

### రూ.50116ల చెక్కును ఎమ్మెల్యేకి అందజేత

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం ఫర్టిలైజర్ మరియు పేష్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ తరుపున విజయవాడ వరద బాధితులు కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు డిడి రూ.50116లను ఫర్టిలైజర్ యాజమాన్యులు మంగళవారం హాయ్ దుర్గం శాతం సభ్యులు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులకు చేశా రు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, మహేష్, సుబ్బయ్య పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

### వ్యక్తిగత పరిశుభ్రత పై గురుకులం విద్యార్థినులకు అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురుకులం విద్యార్థినీలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, గురుకులం ప్రిన్సిపల్ ఎం. సునీత తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వసతి గృహం విద్యార్థినులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులం విద్యార్థినులకు వైద్య బృందం చేత వైద్య పరీక్షలు చేయించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులల్లో మార్పుల దృష్ట్యా విద్యార్థినిలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల ఉధృతి నియంత్రణకు విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వేడివేడి ఆహారంతో పాటు కాచి చల్లార్చిన నీరు త్రాగాలని చెప్పారు. దోమల వ్యాప్తి తో ప్రభలే విష జ్వరాల లక్షణాలను వివరించి, వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. గురుకుల పాఠశాల పరిసరాల్లో మలేరియా వర్కర్ల చేత అబ్బే ట్ క్రిమిసంహారికముందును స్ప్రేయింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. జయమ్మ, స్టాఫ్ నర్స్ బ్యూలా రాణి, గురుకులం సిబ్బంది కె. సుధారాణి, ఎం. సుజాత, ఎం. రమాదేవి, కె. కవిత, కుళ్లాయమ్మ, రేణుకాదేవి, శ్రీ వాణి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకనగర్‌లో అన్నదాన కార్యక్రమం

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ఉరవకొండ రోడ్డు నందు గల శ్రీ వినాయక నగర్ ఆలయంలో ప్రతిష్టించిన వినాయకుని ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మంగళవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభంగా స్వామి వారికి ఉదయాన్నే గంగా పూజ పంచామృతాభిషేకం అష్టోత్తరం మహా మంగళ హారతి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కేఎం ఉమేష్, ఎం దేవప్ప, మాణిక్ రెడ్డి, గోవిందు, ముక్కన్నా, గంగాధర, నాగరాజు, యువకులు పాల్గొన్నారు.



## పెనుకొండలో భారీ ఎత్తున రోడ్ల నిర్మాణాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

రూ.23.31 కోట్లతో 41.50 కిలో మీటర్ల మేర నూతన రోడ్లు



నిర్మించనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజక వర్గంలో అయిదు మండలాల్లో రూ.23.31 కోట్లతో 305 పనులు చేపట్టనున్నామన్నారు. ఇదే విషయమై ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. పెనుకొండ మండలంలో 40 పనులతో 4.15 కోట్లతో 5.68 కిలో మీటర్ల రోడ్లను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. పరిగి మండలంలో రూ.4 కోట్లతో 9 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. సోమందేపల్లిలో రూ.4.37 కోట్లతో 8.41 కిలో మీటర్లు, గోరంట్లలో రూ.5.44 కోట్లతో 10.67 కిలో మీటర్లు, రొద్దం మండలంలో రూ.5.35 కోట్లతో 7.72 కిలో మీటర్ల మేర నూతన రోడ్లు నిర్మించనున్నట్లు మంత్రి సవితమ్మ వెల్లడించారు. ఇలా నియోజక వర్గ వ్యాప్తంగా రూ.23.31 కోట్లతో 41.50 కిలో మీటర్ల మేర నూతన రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. త్వరలోనే రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ నిర్మాణాలతో నియోజక వర్గంలో రహదారుల నిర్మాణాల సమస్య తీరనుందన్నారు.

### నెరవేరనున్న పాతికేళ్ల రహదారి కల

రొద్దం-కందుకూర్లపల్లి మధ్య రహదారి నిర్మించాలని ఆ ప్రాంత వాసులు 25 ఏళ్ల నుంచి కోరుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి సవిత కృషి మేరకు రొద్దం-కందుకూర్లపల్లి రహదారి నిర్మాణానికి మోక్షం లభించింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ రహదారికి 1.25 కోట్ల నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదేవిదంగా రొద్దం మండలం పెద్దిపల్లి రోడ్డు, కంబాలపల్లి స్మశానవాటిక, పెనుకొండ మండలంలో మరువపల్లి రోడ్డు, చిన్నపరెడ్డిపల్లి కల్వర్టు 25లక్షలతో నిర్మిస్తున్నామని, పరిగి ప్రధాన రహదారి నుండి బొరెడ్డిపల్లిగ్రామం వరకు అదేవిదంగా సుబ్బరాయుని పల్లి గ్రామం సోమందేపల్లి మండలం లో స్నేహాలత నగర, సాయి నగర్ కాలనీల్లో రహదారులు వేస్తున్నామని అదేవిదంగా గోరంట్ల మండలం పిఎన్ తాండ మరియు ఎర్రయ్య గారి పల్లి నుండి మేరెడ్డిపల్లి వరక రోడ్లు నూతన రోడ్లు నిర్మించినట్లు మంత్రి సవితమ్మ తెలియచేసారు.

### కాంపౌండ్ వాల్ కష్టాలు ఇక ఉండవు

పరిగి జిల్లా పరిషత్ హై స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణంపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఆ ప్రాంతవాసులు ఎన్నో పర్యాయాలు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల గతంలో విద్యార్థులు ప్రమాదాలకు సైతం గురయ్యారు. ఎన్నో పర్యాయాలు స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతూ వచ్చారు. మంత్రి సవితమ్మ విద్యార్థుల కష్టాలను గుర్తెరిగి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిర్ణయించారు. ఇందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయించారు. గ్రామాలలో ప్రదానంగా అత్యవసర పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఎన్ డి ఎ కూటమి అధికారంలోకి రాగానే గ్రామాల అభివృద్ధి పై దృష్టి సాధించారని మంత్రి సవితమ్మ తెలియచేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెండింగ్ పనులు పూర్తిచేసి , నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తమ శాఖకు అప్పగిస్తే తీసుకోవడానికి వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈ. బ్రమరాంబికా దేవి తెలిపారు. మండల పరిధిలోని రాకెట్లలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈ. భ్రమరాంబికా దేవి స్థానిక ఆరోగ్య సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేయాల్సి ఉందని, వాటిని తక్షణమే పూర్తి చేస్తే వైద్య సేవలకు అనుకూలంగా ఉంటుందని గుర్తు చేశారు. రోడ్లు భవనాల శాఖ మిగిలిన పనులను పూర్తి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేసి తమ శాఖకు అప్పగిస్తే తీసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. వారం రోజుల్లో మరోసారి సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పరిశీలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో త్యాగరాజు, డాక్టర్లు పావని, వెంకటేష్ నాయక్, మనోజ్ఞ, వైద్య ఆరోగ్య సిబ్బంది వేమరెడ్డి, నాగ రంగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పిలుపుతో ఉప్పెనలా కదిలిన విరాళాల సేకరణ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని పిలుపుతో కుందుర్పి మండలంలో ఉప్పెనలా వరదబాధితుల విరాళాల సేకరణ



సాగుతోంది. అటు కేరళ ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వచ్చిన వరదల్లో అనేకమంది చిక్కుకొని తినడానికి తిండిలేక ఉండడానికి చోటు లేకుండా అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బిక్కు, బిక్కుమంటూ పస్తులతో పడిగాపులు కాస్తున సంగతి తెలిసిందే. ఇందుకు స్పందించిన మనసున్న మహారాజు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అలిమినేని సురేందర్ బాబు తన వ్యక్తిగతంగా సహాయం అందించిన సంగతీ మనకు తెలిసిందే. ఆయన ఇచ్చిన విరాళాల సేకరణ చిన్న పిలుపుతో నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చే కార్యక్రమం మంగళవారం ఉప్పెనలా సాగుతుంది. అందులో భాగంగానే మండల కేంద్రమైన కుందుర్పితో పాటు మహంతపురం ఇతర గ్రామాల నుండి అనేకమంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బియ్యం బస్తాలతో పాటు నగదును కూడా విరాళాల రూపంలో ఎమ్మెల్యేకు ఇస్తున్నారు. ఓ మంచి కార్యక్రమానికి ఎమ్మెల్యే పిలుపు నివ్వడం అందుకు స్పందించి నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు విరాళాలు అందించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలో ఇసుక రవాణాలో ఇబ్బందులు లేకుండా సహకరించాలి

### ఇసుక రవాణాదారులు సూచించిన సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇసుక రవాణాలో ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా రవాణా దారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లాలో ఇసుక రవాణాకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన రవాణాచార్జీలపై సంబంధిత అధికారులు, రవాణా దారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఇసుక విధానాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతోందని, మన జిల్లా నుంచి ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డి.ఎల్.ఎస్.సి)లో నిర్దేశించిన ధరలను ప్రస్తుతం అమలు చేయడం జరుగుతోందని, రవాణా ధరలకు సంబంధించి రవాణాదారులు సూచించిన సూచనలను, సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇసుక రవాణా దారులు మాట్లాడుతూ డి.ఎల్.ఎస్.సిలో నిర్దేశించిన రవాణా చార్జీలు గిట్టుబాటు కావడం లేదని తెలిపారు. జిల్లాలో ఇసుక రీచ్ లను మరిన్ని ఏర్పాటు చేయాలని, రీచ్ ల వద్ద వేబ్రిడ్జి ఏర్పాటు చేయాలని, వాహనాల్లో తగినంత ఇసుకను లోడింగ్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మైన్స్ డిడి నాగయ్య, డిటిసి వీర్రాజు, అసిస్టెంట్ జియాలజిస్ట్ రామకృష్ణ ప్రసాద్, ఇసుక రవాణా దారులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తాండలో ఘనంగా మారెమ్మ పరుష



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప తాండలో మంగళవారం మారెమ్మ పరుస ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మారెమ్మ దేవాలయంలో మారెమ్మ దేవతకు ఉదయమే ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలో గిరిజనులు అమ్మవారికి మొక్కలు ఉన్నవారు మొక్కలు తీర్చుకోవడానికి ఊరేగింపుగా ఉరుములు కొట్టుకుంటూ అమ్మవారి దేవాలయానికి వెళ్లి అమ్మవారికి మొక్కలు తీర్చుకొని అనంతరం పొట్టేలను బలి ఇచ్చి మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన బంధువులతో తాండ గ్రామము కిటికీటలాడింది.

## లలిత మెగా మాల్‌లో భారీ అగ్ని ప్రమాదం

**- రూ. ఒకటిన్నర కోటి నుంచి రెండు కోట్ల వరకు నష్టం**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న లలిత మెగా మాల్ లో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే సోమవారం అర్ధరాత్రి రాత్రి 12 గంటల సమయంలో లలితా మెగా మాల్ గోదాంలో భారీగా మంటలు వ్యాపించాయి.గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేశారు.దాదాపు అర్ధరాత్రి12గంటల మొదలైన మంటలు తెల్లవారుజామున 4 వరకు భయంకరంగా మంటలు వ్యాపించాయి.చుట్టుపక్కల స్థానికులు మంటలను చూసి భయాందోళనకు గురయ్యారు.మెగా మాల్ యజమాని విష్ణు మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంపై మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో స్థానికుల నుంచి ఆయనకు ఫోన్ వచ్చిందని తెలిపారు. మెగా మాల్ దగ్గరకు చేరుకునేసరికి గోదాం మొత్తం భారీగా మంటలు వేపిస్తున్నాయన్నారు. దాదాపు కోటినర నుంచి రెండు కోట్ల వరకు నష్టం వాటిలినట్లు తెలిపారు.

## మాతృ,శిశు మరణాలు అరికట్టాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ బి .దేవి**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన ఆగష్టు మాసంలో జిల్లాలో జరిగిన 2 మాతృమరణాలు మరియు 25 శిశు మరణాలుకుగాను. 2 మాతృ మరణాలు. 6 శిశు మరణాలు ను ర్యాండమ్ గ మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమీక్షా సందర్బంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి. దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముక్యంగ శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు ,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని , ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల ప్రతేక జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు,, తల్లి, బిడ్డకు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు , మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు ప్రతి తల్లి శిశువుకు పాలిచ్చు టెక్నిక్స్ తెలుసుకోవాలన్నారు .అంతిమంగా ఏ శిశువు జన్మిస్తూ మరణించ కూడదు ఏ తల్లి జన్మనిస్తూ మరణించ కూడదని తెలిపారు. ఈ సమావేశంలో డా.యుగంధర్ డిఐఓ, ఐసిడి యస్.పిడి .డా.శ్రీదేవి ,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డాక్టర్స్ మత్తు మందు నిపుణులు డా .నాగేంద్ర ,చిన్న పిల్లల వైద్య నిపుణులు డా శంకర్ నారాయణ. స్త్రీ వైద్య నిపుణులు డా నిసార్ బేగం, డా .అరుణ,డా. విజయకుమార్ అప్నా ,యం పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న, ఎంపిహెచ్‌యస్ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడలో వరద బాధితులకు అండగా దగ్గుపాటి సైన్యం

▸▸ మొదటి పేజీ తరువాయి



వరద సహాయక కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 40వ డివిజన్ కు ఇన్ ఛార్జిగా ఎమ్మెల్యే దగ్గుపాటిని నియమించారు. దీంతో సోమవారం 60టన్నుల కూరగాయలను సేకరించి వాటిని విజయవాడ పంపారు. ఆయన కూడా సోమవారం విజయవాడకు చేరుకుని బాధిత ప్రాంతంలో పర్యటించారు. అక్కడి పరిస్థితులన్నీ తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి తన బృందంతో కలిసి 40వ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లారు. అక్కడ బాధితుల కష్టాలను తెలుసుకుంటూ వారికి ధైర్యం చెప్పారు. అనంతరం వారికి నిత్యాసరాలు కూరగాయలు అందజేశారు. అలాగే కాలనీల్లో జరుగుతున్న క్లీనింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో తాము ఈ ప్రాంతానికి వచ్చినట్టు చెప్పారు. తనతో పాటు తన బృందం సోమవారం నుంచి బాధితులకు సాయం అందిస్తున్నట్టు వివరించారు. ఇప్పటికే 60టన్నుల కూరగాయలు, నిత్యావసరాలు అందిస్తున్నట్లు తెలిపారు. వరదల్లో ప్రజలు చాలా నష్టపోయారని.. వారు ఇన్ని రోజులు సంపాదించింది మొత్తం కోల్పోయారన్నారు. ఇళ్లు, వాహనాలు, ఎలక్ట్రికల్ వస్తువులు ఇలా అన్నీ దెబ్బతిన్నాయన్నారు. దీనిపై నష్టాన్ని అధికారులు అంచానా వేస్తున్నారని కచ్చితంగా బాధుతుల్ని ఆదుకుంటామని వివరించారు. మరోవైపు వరదలు ప్రారంభ సమయం నుంచి ప్రభుత్వం అందిస్తున్న సాయం పై బాధితుల్లో హర్షం కనిపిస్తోందన్నారు. కచ్చితంగా బాధితులకు పూర్తి స్థాయిలో సాయం అందే వరకు అండగా ఉంటామని దగ్గుపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, కృష్ణారెడ్డి, జనసేన జిల్లా నాయకుడు జయరాం రెడ్డి, అనంతపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తొండపు నాటి రమేష్, రాయల్ మధు, జోగి రాజేంద్ర, బండి కాశీ విశ్వనాథ్, దలవాయి వెంకటనారాయణ,వన్నూరప్ప, వడ్డే వెంకటేష్, ధరూర్ ఓబుల నాయుడు, సంతోష్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బయ్య, గంగవరపు సురేష్, అలివేలు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, నవీన్, బండి కాశి, సంతోష్, వినోద్, సుదర్శన్, తిరుమలేష్‌తదితరులు పాల్గొన్నారు.

## "సేవలో" ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

▸▸ మొదటి పేజీ తరువాయి

వారి తండ్రి రవి కుమార్ ఒక నెల పెన్షన్ చెక్కును విరాళంగా ముఖ్యమంత్రికి అందజేశారు. నడుచుకుంటూ వెళ్లలేని కాలనీలకు జెసిబి సహాయంతో వెళ్ళారు.బురదలో నడుచుకుంటూ ఇంటి ఇంటికి వెళ్లి సరుకులు పంపిణీ చేశారు. మోకాళ్ళ లోతు నీటి లో వెళ్లి అక్కడ చిన్న పిల్లల తో మాట్లాడి మనో ధైర్యాన్ని నింపారు.అక్కడ గ్రామస్తులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. దాదాపు వెయ్యి కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని విధాల ఆదుకుంటారని ఎమ్మెల్యే అన్నారు.







## గుల్జార్ పేటలో వినాయక చవితి వేడుకలు..

### అన్నదానంలో భారీగా పాల్గొన్న భక్తులు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం గుల్జార్ పేట లో వినాయక చవితి వేడుకలు మతసామారాస్యానికి ప్రతీకగా నిర్వహిస్తున్నారు. హిందూ, ముస్లిం సోదరులు సోదర భావంతో భారీ గణపయ్యను ప్రతిష్టించారు. వేడుకల్లో భాగంగా నాలుగవ రోజు మంగళవారం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్, తారీక్, దిలావర్, అశోక్, వినోద్, మహేష్, చిన్న, బాల, సాయి విశ్వనాథ్, సాయి నరసింహ, బ్రహ్మ, పీటర్, పిల్లు, ఇమ్రాన్, మహమ్మద్, ప్రభాస్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

## - నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గణేష్ నిమజ్జనానికి అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేయాలని మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. మేయర్ మహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలిసి రాచాన పల్లి వంక,చెక్ డ్యామ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నిమజ్జన ఏర్పాట్లలో అలసత్వం వహించవద్దని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. క్రేన్లను ఏర్పాటు చేయాలని, విద్యుత్ లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవా లన్నారు. శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.నిమజ్జనంకు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శ్రీహరి బాబు,కార్పొరేటర్ కమల్ భూషణ్,వైసీపీ నాయకులు చింతకుంట మధు,ఏఈ విజయ్ రాజు పాల్గొన్నారు.

# బాలామృతం చిన్నారులకు ఆరోగ్య ఔషధం

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ విష్ణువర్ధని



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బాలామృతం చిన్నారులకు ఆరోగ్య ఔషధం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ విష్ణు వర్ధని స్పష్టం చేశారు. పోషణ మాసోత్స వాలలో భాగంగా నగరంలోని టిఎన్ఆర్ కాలనీ, ఉమా నగర్ అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటుచేసిన పోషణ మా సోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలింతలు గర్భవతులు చిన్నారులు కిశోర బాలికలకు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. బాలామృతం చిన్నారుల పాలిట అమృతమని తెలిపారు. బాలామృతం తో చేసే వివిధ రకాల వంటకాలను చేసి గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు అందించారు. ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం ద్వారా వివిధ రకాల వంటకాలను చేసి చిన్నారుల ఆరోగ్యంలో పోషక విలువలు పెంచేందుకు తోడ్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య భారతదేశానికి నాంది పలుకుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్లు లక్ష్మీనరసమ్మ, ప్రమీల, సత్యవతి, స్వర్ణలత, ఏఎన్ఎం లీలావతి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలపై 13న బహిరంగ సమీక్ష

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలంలో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023 ఏప్రిల్ 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై ఈనెల 13న రూరల్ ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో సామాజిక తనిఖీలపై బహిరంగ సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఈ సమీక్ష జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

# మాదిగలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో జనసేన జెండాలను తొలగించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయితీలో సర్వే నెం. 194 -8లో 10.54లో మాదిగలకు, నిరుపేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో కొందరు వ్యక్తులు జనసేన పార్టీ జెండాలను పాతి, మా స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని తక్షణమే ఆ జెండాలను తొలగించి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేపీ నారాయణస్వామి, చిన్న పెద్దన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్అండ్బి గెస్ట్హౌస్లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలోనూ ఉప్పరపల్లి గ్రామంలో తమ స్థలాల్లో నాటుకున్న బండలను ధ్వంసం చేశారని, అప్పుడు పరిటాల సునీతమ్మ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మాదిగలకే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అయితే కొందరు రాప్తాడు జనసేన నాయకులు పేరుతో మాదిగల ఇళ్ల స్థలాల్లో జనసేన జెండాలను నాటరని, మాదిగలకు భయభ్రంతులకు గురిచేస్తున్నారని,వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



జెండాలను తొలగించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు పిలునివ్వడం తో పాటు జిల్లా, నగర బంద్కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయ కులు రవిరాజ్, నగేష్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పొగాకు సేవించడం నిషేధం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో మంగళవారం ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో పొగాకు పదార్థాల వాడకం నిషేధం మీద కార్యక్రమాని జిల్లా పొగాకు నియంత్రణా అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా లోని ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటినీ పొగాకు పదార్థాల సేవన రహితంగా మార్చాలని వైద్య ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని యస్ యస్ బిన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా పొగాకు నియంత్రణ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయ చుట్టూ ప్రక్కల,పొగాకు సంబంధించిన దుకాణాలను, కార్యాలయ ఆవరణలో బీడీలు, సిగరెట్లు గుట్కా, పాన్ పరాగ్,కైని ,జర్దా, మొదలగు పదార్థాలను నిషేధించడం జరిగిందన్నారు. దీనికి సంబందించిన గోడ పత్రాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్టం-2003 చట్టం ప్రకారం,బహిరంగ ప్రదేశా ల్లో ధూమపానం చేస్తే 200 రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లల చేత సిగరెట్ , పొగాకు




ఉత్పత్తులు, అమ్మ రాదు వారిచేత అందించరా దన్నారు. విద్యాసం స్థలకు 100 గజాల లోపు, పొగాకును నిషేధిం చడం జరిగిందనీ అతిక్రమించిన వారు శిక్షర్హులన్నారు. అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను పొగాకు రహిత ప్రాంతంగా మార్చడానికి ప్రతి ఒక్కరు చేతులు కలపాలని వారు అన్నారు. ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల చేత, పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమ సామజిక కార్యకర్త మరియు, డీసీఎం శ్రీరాములు ప్రేమ్ బాబు, డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి మానసిక వైద్య అధికారి, సోషల్ వర్కర్ వరలక్ష్మి , డిగ్రీ విద్యార్థులు , కళాశాల యాజమాన్యం , డాక్టర్ బాబా ఫక్రుద్దీన్ మానసిక తత్వవేత్త, నిర్మల , ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు

# విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటికరణ ఆపాలని రాస్తారోకో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటికరణ ఆపాలని జిల్లా కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టవర్క్లాక్ సమీపంలోని ప్లై ఒవర్ వద్ద " రాస్తారొకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సీపీఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, సీపీఎం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,సీఐటీయూ నగర కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి,ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి ఏసురత్నం మాట్లాడుతూ బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఉక్కు పరిశ్రమలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి వేగవంతం చేసిందన్నారు. 32 మంది ప్రాణత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో చేస్తున్న ప్రైవేటీకరణను నిలిపివేయడానికి అడ్డుకోవాలన్నారు. ఉక్కు పరిశ్రమను నష్టాలలోకి నెట్టడానికి ఉత్పత్తి సామర్థ్యం తగ్గించి మరింత నష్టాల్లోకి నెట్టివేస్తున్నారన్నారు.కార్పోరేట్ కంపెనీలకు ఉక్కు పరిశ్రమను దారాదత్తం చేస్తూ వేలాది మంది కార్మికులను రోడ్డుపాలు చేయడమే బిజెపి లక్ష్యమన్నారు.ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించి పోరాటాలతో సాధించుకున్న పరిశ్రమను కాపాడుకోవాలన్నారు.విశాఖ ఉక్కు పరిశ్రమను "స్టీల్



అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్" లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కానివ్వమని జెప్పిన టిడిపి,జనసేన,ఎన్డిఏ కూటమి పార్టీలు వారి మాట నిలుబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, సీపీఎంనాయకులు రామిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,జిల్లా ఉపాధ్యక్షులు రాజు,నాగవేణి,రైతు సంఘం జిల్లా నాయకులు మధు, నగర నాయకులు హరికృష్ణ, అక్బర్, కృష్ణానాయక్, వెంకటేష్, బాబు, ఎర్రప్ప, అసేన్,గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గార్లదిన్నె పోలీస్ స్టేషన్లో అధికారుల పేర్లు మార్పు లేదు!

## - జిల్లా ఎస్పీ నుంచి డిఐజి,డిజిపిలు ఇంకా పాత వారే

## - పోలీసుల తీరుపై మండిపడుతున్న టిడిపి శ్రేణులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం నకు అత్యంత సమీపంలో ఉన్న జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మండలం గార్లదిన్నె మండల కేంద్రం. రాష్ట్ర డిజిపి అనంతపురం రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీలు సైతం మారిపోయారు. కానీ గార్లదిన్నె స్టేషన్ లో మాత్రం ఇంకా మారకుండా అలాగే ఉండిపోయారు. పోలీసుల తీరుపై టిడిపి సైన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత పకడ్బందీగా అధికారులు మారిన వెంటనే వాటిని సరిచేసి ఎప్పటికప్పుడు ప్రజలకు పూర్తిస్థాయి సమాచారం అందించాల్సిన పోలీస్ స్టేషన్లలో ఇంత నిర్లక్ష్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇందులో పోలీసు అధికారుల నిర్లక్ష్యమా లేక వారికి ప్రస్తుతం ఉన్న ఉన్నతాధికారుల పేర్లు రాయడం ఇష్టం లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై టిడిపి శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గార్లదిన్నె పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ జగదీష్ తనిఖీ చేశారు. ఆయన పరిశీలన అనంతరం అయినా పేర్లను మారుస్తారా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు తమ మొద్దు నిద్రను వేడి పేర్లను మార్చండి అంటూ కోరుతున్నారు.



# శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించండి - జిల్లా ఎస్పీ జగదీష్

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతలు, నేరాలు, పెండింగ్ కేసులపై సీఐ యుగంధర్ను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. రౌడీషీటర్లు, అసాంఘిక శక్తుల వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. లోక్ అదాలత్లో రాజీ పడే కేసులను ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి స్వచ్ఛందంగా రాజీ పడేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు



# హిందీ పరీక్షా కేంద్రం ప్రారంభం..



డి .హీరేహాళ్ మేజర్ న్యూస్ :మండలంలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రిన్సిపాల్ డాక్టర్ జైనబి మరియు మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎఎ సాదిక్ సందర్శించి హిందీ పరీక్ష కేంద్రాన్ని బాల మేధావి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రారంభించారు . ఈ పరీక్షా కేంద్రం నందు హిందీ పరిచయ్, ప్రాథమిక మరియు మాధ్యమిక వంటి పరీక్షలకు విద్యార్థులు కట్టుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు హిందీ భాష యొక్క విశిష్టత ప్రాధాన్యత గురించి వాళ్లు వివరించారు. హిందీ భాషలో మంచి పట్టు సాధించినట్లయితే దేశంలో అనేక ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని , అబ్రాడ్ వంటి దేశాలకు వెళ్లడానికి ధైర్యంగా ఉంటుందని మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సాదిక్ విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం వన్నూర్ స్వామి ప్రధానోపాధ్యాయురాలు వి. శ్యామల , ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# కుటాలపల్లిలో గణపతి లడ్డు వేలం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కుటాలపల్లి గ్రామంలో వినాయకుని నిమ జ్జనం సందర్భంగా గణపతి లడ్డును వేలంపాట నిర్వ హించారు. ఈ వేలం పాటలో వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన గణేశుని భక్తులు పాల్గొన్నారు. ఆనంద్ మోహన్ అనే వ్యక్తి రూ. 42,000 వేలంపాట పాట పాడి లడ్డు ను సొంతం చేసుకున్నారు. అదేవి ధంగా మండల పరిధిలోని రాగానిపల్లి గ్రామంలో పి. ఆది నారాయణ అనే వ్యక్తి లడ్డు వేలం పాట పాడి 1,82,000 పైచిలుకు దక్కించుకున్నారు. దీంతో పలువురు గణేష్ భక్తులు ఆనం దం వ్యక్తం చేయగా వేలంపాటలో లడ్డు దక్కించుకున్న భక్తుల స్వామివారి ప్రసాదాన్ని తాము దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వీరిని డప్పు వాయి ద్యాల మధ్య సన్మాన కార్యక్రమం నిర్వ హించి ఊరేగింపుగా చేశారు.

# విద్యుదాఘాతంతో భవన కార్మికుడు మృతి



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళ వారం పెను ప్రమాదం తప్పింది. మెటికలు నిర్మిస్తున్న స్లాబ్కు వైబ్రేటర్ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్ దెబ్బతినడంతో భవన నిర్మాణ కార్మికుడు నల్లబోతుల రవి(24) విద్యుద్ఘాతానికి గురై మృతి చెందారు. స్థానికులు, పోలీసులు సమాచారం మేరకు... పట్టణంలోని వెంగమనాయుడు కాలనీకి చెందిన నల్లబోతుల రవి భవన నిర్మాణ కార్మికుడుగా పని చేస్తూ జీవనం కొనసాగించేవాడన్నారు. పనిలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెటికలు నిర్మాణంకు స్లాబ్ వేస్తుండగా కిందకు దిగుతూ తరగతి గది వరండాలోని ఐరన్ గ్రిల్ను పట్టుకోవడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యాడన్నారు. గమనించిన తోటి భవన నిర్మాణ కార్మికులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలియజేశారన్నారు. సంఘటనాస్థలాన్ని, మృతదేహాన్ని సీఐ యుగంధర్ పరిశీలించి సంఘటనపై ఆరా తీశారు. మృతునికి భార్య సుజాత, కుమారుడు వీరాంజనేయులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంతంగా గణేశ నిమజ్జనం..

## – యువత డాన్సులు.. కేరింతలతో ఉత్సాహంగా సాగిన ర్యాలీ



ఓబుల దేవర చెరువు: మేజర్ న్యూస్: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు కొన్ని గ్రామాల్లో మంగళవారం ప్రశాం తంగా గణేష్ నిమజ్జనం జరిగింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా మండల వ్యాప్తంగా వాడ, వాడల వినాయ కుని విగ్రహాలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రదేశంలో సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనానికి గణనాథులు కొలువు తీరారు. నిమజ్జనం చివరి రోజు తీర్థ, ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా స్థానిక పోలీసులు ముందస్తుగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విగ్రహాలన్నీ ర్యాలీగా మండపాల కమిటీ సభ్యులు ట్రాక్టర్ల పై మెరువని కార్యక్రమం నిర్వహించారు. వినాయక ర్యాలీ సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున యువత డిజే స్టెప్పులు, రంగులు చల్లుకోవడం జరిగింది. మాహిళలు సైతం ఉత్సాహంగా ఈ వినాయక విగ్రహ ఊరేగింపు ర్యాలీలో పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ నిమజ్జనం..



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని చోళసముద్రం గ్రామ పంచాయతీ రాజీవ్ కాలనీలో మంగళవారం వినాయక నిమజ్జనం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ పాల్గోన్నారు.ఈ సంధర్భంగా చోళసముద్రం గ్రామ రాజీవ్ కాలనీ ప్రజలు, పెద్దలు,మహిళలు యువత ఆధ్వర్యంలో రమానందన్ ని ఉత్సహంతో పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.వినాయక విగ్రహం వద్ద స్వయంగా రమానందన్ పూజలు నిర్వహించి, ట్రాక్టర్ ని నడిపి భక్తాధులను అలరించడం జరిగింది.గ్రామప్రజలు అందరు పూజలో పాల్గొని రమానందన్ ని ఘనంగా సత్కరించి,యువకులు గణేష్ చిత్ర పటం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజల భక్తాదులు పాల్గొన్నారు.

## "నేటి దినపత్రిక సూర్య" వార్తకు స్పందన

# అక్రమ ఇసుక రవాణాపై కొరడా ఝుళిపించిన అధికారులు

**శింగనమల,మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ వార్తకు రెవెన్యూ,పోలీస్ అధికారులు స్పందించి ఇసుక డంపును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక ఇటాచ్ రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శింగన మల మండలంలో అక్రమ ఇసుక రవాణా పై అధికారులు కొరడా జులిపించారు. శింగన మల మండలం పెద్ద జలాలపురం,పెరవలి ప్రాంతంలోని అక్రమ ఇసుక డంపును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక ఇటాచ్, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. శింగనమల తహశీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఇసుక డంపును తాడిపత్రి మైన్స్ అండ్ జియాలజి శాఖకు అప్పగించినట్లు తెలియజేశారు.








# విజయవాడకు తరలిన అగ్నిమాపక సిబ్బంది



హిందూపురం మేజర్ న్యూస్: విజయవాడలో వచ్చిన వరద నీటి కి వేల సంఖ్యలో గృహాలు వాటి శుభ్రత కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 110 ఫైర్ ఇంజన్లో రాష్ట్రంలోని అన్ని అగ్నిమాపక కేంద్రాల నుంచి సిబ్బంది తరలివెళ్లి అక్కడి ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. అందులో భాగంగా సత్య సాయి జిల్లా నుంచి హిందూపురం, మడకశిర, ధర్మవరం ,పుట్టపర్తి అగ్నిమాపక అధికారులు ప్రభాకర్, విజయ్ కుమార్, రాజు తో పాటు ఇతర అగ్నిమాపక కేంద్రాల సిబ్బంది తరలి వెళ్లారు. గత కొద్దిరోజులుగా వరద ఉధృతికి జనం నీటిలో జీవనం సాగిస్తున్నాడంట వారికి సహాయ సహకారం అందిస్తూ తగ్గిన తర్వాత వారి ఇళ్లలోని బురదను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందుకోసం వారు కొన్ని రోజులుగా విజయవాడలోని ముంపు ప్రాంతంలో సేవలందిస్తున్నారు.

# పేకాటరాయుళ్లు అరెస్ట్



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం మరవ కొత్తపల్లి సమీపంలో పేకాట ఆడుతున్న ఆరు మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 5160 రూపాయలు స్వాధీనం చేసుకున్నామని రెండు ద్విచక్ర వాహనాలు కూడా స్వాధీనం చేసుకున్నామని, వీరిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ మునీర్ అహమ్మద్ తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో నేడు వినాయక విగ్రహ ప్రతిమల నిమజ్జనం సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ చెన్న కృష్ణ తెలిపారు. పట్టణ వాసులు విషయాన్ని గమనించాలని కోరారు. పట్టణ ప్రజలు అవసరమయ్యే వాటికి ముందు గానే సరిచూసు కోవాలని కోరారు.

# కరణం నాగేష్ బాబు ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు



హిందూపురం మేజర్ న్యూస్:-బిజెపి పట్టణ అధ్యక్షులు కరణం నాగేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక లేపాక్షి రోడ్డులో బిజెపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 పైగా ప్రజలు బిజెపిలో నూతన సభ్యులుగా తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రమణ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి,మహిళ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులురాలు ఈ. భాగ్యలక్ష్మి గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ వెంకట శివప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్, భారతి, రమణి,పట్టణ ఉపాధ్యక్షులు రవి, పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, చింత బాబు, చౌడప్ప, శేషు తదితరదర బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకుందాం రండి

**– పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి – వరద బాధితులకు 1000 క్వింటాళ్ల బియ్యం, అందజేస్తున్నాం**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలో తెదేపా నాయకులు ఆధ్వ ర్యంలో రెండు రోజు లుగా వరద బాధితు లను ఆదుకునేం దుకు ఇంటింటికి తిరుగుతూ నిత్యవసర సరుకులు నూరు క్వింటాళ్ల బియ్యం ,దుస్తులు, సేకరించడం జరిగింది.వరద బాదితులను ఆదుకోవడానికి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు ముందుకు రావాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలు పునిచ్చారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రజలు స్పంచించి ఆదుకొనేం దుకు ముందుకు రావడం అభినంద నీయమన్నారు. మంగ ళవారం కార్యక్ర మాన్ని ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి ప్రజలనుఆదుకున్నారని పేర్కొన్నారు. తమవంతు సాయంగా వరద బాధితులను ఆదుకోవ డానికి పుట్టపర్తినియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి సుమారు 1000 క్వింటాళ్ల బియ్యం, సరుకులు, దుస్తులు సేకరించి వరద బాధితులను మనవతా దృక్పథంతో పంపడం జరుగుతుం దన్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏపిలో ఇలాంటి విపత్కర పరిస్థితిని ఎన్నడుచూడలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వరదల్లో చిక్కుకున్న వరద బాధితులనుఆదుకొని వారి పాలిట ఆపద్బాంధవుడిగా నిలిచారనికొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మనం బాధల్లో ఉన్న వారిని ఆదుకోవడం మన కర్తవ్యం అన్నారు. వరదల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి అందరూ ముందుకు రావాలని, టిడిపి , బిజెపి, జన సేన ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివ శంకర్ , రామచంద్ర , బుట్టి డాక్టర్ నాగభూషణం, సలాం ఖాన్ , మంజునాథ్ రెడ్డి బాబావలి, మస్తాన్ , పాప రాయుడు , అబ్బాస్ , రషీద్ , గన్ రెడ్డి, శివారెడ్డి, నరసింహులు రవీంద్ర అరవింద్ డీలర్లు నాగరాజు, శంకర, నరసింహులు, మాజీ డైరెక్టర్ నరసింహులు, కేశవ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై నివేదికలు ఇవ్వాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్:** భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల ఆయా శాఖల పరిధిలో జరిగిన నష్టాలను అంచనా వేసి వెంటనే నివేదిక అందించాలన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వర్షాల వల్ల కలిగిన నష్టం పై సెక్టార్ వైజ్ ఇచ్చిన ఫార్మేట్ లలో నివేదికలను అందజేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో ఒక సమావేశం నిర్వహించబోతున్నారని, ప్రతిష్టాత్మకంగా అర్జీల పరిష్కారం చేయాలన్నారు. పరిష్కరించిన అర్జీదారులకు ఫోన్ చేసి నాణ్యతగా అర్జీలను పరిష్కరించారా లేదా అనేది తెలుసుకోవాలన్నారు. రీఓపెన్ ఆయన కేసులను పరిశీలించాలని, ఎందుకు రీఓపెన్ అవుతున్నాయని అనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతిరోజు అరగంట సమయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి అధికారులు కేటాయించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసి శిరీష, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిపిఎం ఆనంద్, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఎపిఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిఎస్ఓ శోభారాణి, ఎల్డిఎం నర్సింగరావు, పీఆర్ ఎస్ఈ కెవికెవి ప్రసాద్, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశేనాయక్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శ్రీహరి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, ఎన్‌పి కుంట, గాండ్లపెంట,
విడపనకల్లు, వజ్రకరూరు, అమరాపురం,
రొళ్ల, గుడిబండ, అగళి

# ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం..

**– చంద్రబాబుకు చెక్కును అందించిన ఎమ్మెల్యే రాజు..**



మడకశిర, మేజర్ న్యూస్ బీ విజయవాడ లోని కలక్టరేట్ లో మంగళవారం ఎమ్మెల్యే రాజు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి,వరద బాధితుల కు అండగా ముఖ్య మంత్రి సహాయ నిధికి రెండు లక్షల రూపాయల చెక్కును ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు అందచేశారు. అనంతరం విజయవాడలోని వరద బాధితుల కాలని లను ఆయన సం దర్శించారు.కాలని వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.సమస్యల విన్న ఆయన సానుకూలంగా స్పం దించి,వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొంటుందని ఆయన తెలిపారు..



# ఆసుపత్రుల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారిద్దాం

**– ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆసుపత్రుల ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ కోసం కమిటీని ఏర్పాటు చేసి ఆసుపత్రిలోని అందరి డాక్టర్లకు, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లకు, నర్సులకు, హౌస్ సర్జన్లకు, ల్యాబ్ టెక్నీషియన్లకు, మెడికల్ సిబ్బందికి, శానిటేషన్ సిబ్బందికి ఈనెల పది నుంచి 13వ తేదీ వరకు మెడికల్ కళాశాలలోని సుశ్రుత హాలులో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ నవీన్ కుమార్ తో పాటు ప్రారంభించిన తర్వాత సర్వజన ఆసుపత్రి వైద్య పర్యవేక్షకులు డాక్టర్ కెఎస్ఎస్ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ ఆసుపత్రుల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అధ్యయనం చేయడానికి, వ్యాధులను నిర్ధారించడానికి, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని వైద్య విద్యా సంచాలకులు ఇచ్చిన మార్గ నిర్దేశానుసారము ఆసుపత్రిలో అన్ని నివారణ పద్ధతులను ప్రామాణికంగా పాటించి వ్యాధులను అదుపు చేయనున్నామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మైక్రో బయాలజీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ బి శాంతి రెడ్డి,హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌజన్య కుమార్, సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్ హైమావతి, డాక్టర్ రోషన్ షాబ్, డాక్టర్ జగదీశాచార్యులు, డాక్టర్ ఏ గీతాంజలి,డాక్టర్ సరోజ,డాక్టర్ శైలజ,డాక్టర్ ప్రవీణ,డాక్టర్ ప్రియాంక,డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు నాలుగు రోజుల పాటు శిక్షణను ఇవ్వనున్నారని డాక్టర్ కె ఎస్ ఎస్ వేంకటేశ్వర రావు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన ప్రధాన ఉపాధ్యాయులు నరేంద్ర, ప్రకాష్ రెడ్డి, సుజాత, శ్రీ శివప్రసాద్, శ్రీ రవికుమార్ లను మడకశిర యూటీఎఫ్ తరుపున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండు మల,జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శులు జయచంద్రారెడ్డి, సుధాకర్, హాజరు అయ్యారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ లకు గుండుమల శాలువా కప్పి ,పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మడకశిర యూటీఎఫ్ అధ్యక్షుడు భూతన్న, మనోహర్, భక్తర్, కృష్ణమూర్తి యూటీఎఫ్ నాయకులు నారాయణస్వామి, తాహిర్వలి, హరికృష్ణ, నరేష్, మాలింగప్ప, జోగప్ప, హనుమంతరాయ్, నరసింహప్ప మూడ్లగి రియప్ప, ఈశ్వర్, నరసింహమూర్తి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జగన్ నిర్వాకం వల్లనే విజయవాడ నీట మునక

## - బాధ్యతలను ఆదుకునేందుకు ముందుకు రండి - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** వైసిపి అధినేత జగన్ రెడ్డి గత ఐదేళ్ల పాల నలో చేసిన నిర్వాకం వలనే విజయవాడ భారీ వరద కారణంగా నీట మునిగిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి విమర్శించారు. మండలంలోని ఉంట్ల వారిపల్లిలో టీడీపీ ఉప సర్పంచ్ జర్ల వెంకటస్వామి రెడ్డి మనుమరాలు జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు అనంతరం మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డిలు మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయసులో కూడా వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితు లను పరామర్శిం చారు. ఒక ముఖ్య మంత్రి జేసిబి మీద కూర్చుని వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులను కష్టాలు అడిగి తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.బుడమేరు ప్రవాహం వల్ల విజయవాడనగరంలోని కొన్ని ప్రాంతాల్లోని కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. వీరిని అదుకొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం రాత్రి పగలు అక్కడే ఉండి బాధితులను అదుకుందని గుర్తు చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వరద బాధితులను ఆదుకోవడానికి అందరూ ముందుకు రావాలని ఆమె పిలు పునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడం మనిషిగా మన వంతు కర్తవ్యం అన్నారు.



ప్రతి ఒక్కరూ వరద బాధితులను ఆదుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు తమ వంతు సహాయంగా నియోజకవర్గం నుంచి 1000 క్వింటాళ్ల బియ్యం, సరుకులు, దుస్తులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి కి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు పిట్టా ఓబుల్ రెడ్డి,జయ చంద్ర,అంజినప్ప , పీట్లా సుధాకర్, నిజాం,ఓబుల్ రెడ్డి ,సుధాకర్ , ఎంపీటీసీ శ్రీనివా సులు, సర్పంచ్ శంకర్ రెడ్డి,ఉంట్లమహేశ్వర్ రెడ్డి,కుర్లి శివారెడ్డి , జౌళి బాబా, లక్ష్మీ నారాయణ రెడ్డి, బోరు రమణ, వెంకటరా మిరెడ్డి , కుర్లి గంగిరెడ్డి , వినయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ, జన సేన,బిజెపి నాయ కులు కార్యకర్తలు అభిమానులు తదిత రులు పాల్గొన్నారు .

# చట్టాలపై అవగాహన ఉండాలి

## - జిల్లా ఐసీడీఎస్ పీడి శ్రీదేవి, జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఐసీడీఎస్ పీడి శ్రీదేవి, జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి సూచించారు. మంగళవారం సాయంత్రం నగరంలో అరవింద నగర్ లో ఉన్న బీసీ గర్ల్స్ కాలేజ్ హాస్టల్స్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఫోక్సో చట్టం, డ్రగ్స్ వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు, గుడ్ టచ్, బ్యాడ్ ట్యాచ్, తదితర వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ పిడి శ్రీదేవి , బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ నోడల్ అధికారి వనజాక్షి, ప్రొటెక్షన్ అధికారి చంద్రకళ, అనంతపురం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి శ్రీదేవి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు పౌష్టికాహార మహోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా చిన్న వయస్సుల్లోనే సరైన శరీర దృఢత్వం ఏర్పడక రక్తహీనతకు గురై ప్రాణాలకే ప్రమాదమన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.



డిడి కుష్బు కొఠారి మాట్లాడుతూ బాలికలకు విద్యార్థి దశ చాలా కీలకమని, పాఠశాల, కాలేజీ స్థాయిలో బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేసుకోవద్దని సూచించారు. ప్రస్తుతం అమలౌతున్న చట్టాలపై ప్రతి విద్యార్థిని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు సుజాత,ఆదిలక్ష్మి, శిరీష, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అన్ని విధాల తోడ్పాటు..

## రాకెట్లలో రాయితీ ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండగా నిలబడి తోడ్పాటు అందిస్తుందని వ్యవసాయ సిబ్బంది ఎంపీఈవో రామ్మూర్తి, తెదేపా నాయకులు శశింద్ర, తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని రాకెట్ల రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం అందించే రాయితీ ప్రత్యామ్నాయ విత్తన ఉలవలను రైతులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే రాయితీ ఉలువల మార్కెట్ ధర రూ.8700లు అని వెల్లడించారు. అందులో 80 శాతం రాయితీ పోను రైతు వాటా ( 20 శాతం ) రూ.1740లు మాత్రమే చెల్లించాలని చెప్పారు. రాయితీ విత్తనం అవసరమైన రైతులు తన సంతకంతో కూడిన నిరభ్యంతర పత్రాన్ని అందించాలని సూచించారు. ప్రభుత్వం రాయితీతో అందించే విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ఈవో రామ్మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఎన్. రామ్మోహన్, పాండురంగ, మురళి, ఎర్రి స్వామి, క్రాంతి, సన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎద్దులతో 8 గంటల్లో 11 ఎకరాలు దున్నిన యువ రైతు మహేష్

## - ఎద్దులను ఊరేగించిన రైతులు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నాలుగు రోజుల్లో ఎద్దులతో దున్నాల్సిన భూమిని మంగళవారం నాలుగు గంటల్లో పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నాడు కమలపాడు గ్రామ రైతు గొరవ మహేష్. వివరాల్లోకి వెళితే నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కమలపాడు గ్రామానికి చెందిన గొరవ మహేష్ తన రెండు ఎద్దులతో ఉదయం నాలుగు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11 ఎకరాల భూమిలో ఒక్కడే గుంటుక తోలాడు. తక్కువ సమయంలో ఎంతో చెమటోడ్చి పొలాన్ని దున్నిన రైతు మహేష్‌ను రైతుల అభినందించారు. గ్రామంలో పొలాన్ని దున్నిన ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ రైతుల ఎర్రి స్వామి, మల్లికార్జున, గంగా, భరత్, రంగా, గణ, వంశీ, రఘు పాల్గొన్నారు.





# గణేష్ ఉత్సవాల్లో రాయలసీమ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకరయ్యకు ఘనసత్కారం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం భవాని నగర్ వినాయక మంటపం వద్ద నాలుగవ రోజు మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు తొండపునాటి శంకరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారీ సంఖ్యలో వచ్చిన భక్తులకు శంకరయ్య స్వయంగా స్వామివారి ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శంకరయ్యను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో వనజ, రమ, హరి, త్రివేణి, చెన్నమ్మ, వరాలు, ఉష, నారాయణ, సాయికిరణ్, సాయి చిన్న సునీల్ గిరి మహేష్ జగన్ భవాని నగర్ మహిళలు యువకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మృతి

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కంచరవాండ్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి గ్రామానికి చేరుకుని మృతుడి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. మండలంలో వైఎస్ఆర్సిపి బలోపేతం కోసం లక్ష్మీరెడ్డి ఎంత కృషి చేశారని కొనియాడారు. వాళ్ళు అర్పించిన వారిలో జడ్పిటిసి కవితా శివశంకర్ రెడ్డి, పారిశ్రామికవేత్త విశ్వనాథ రెడ్డి, సర్పంచులు ఆదినారాయణ, లక్ష్మీ నరసమ్మ ,రంగారెడ్డి, అర్పిత, ప్రకాష్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి రవీంద్రారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్ ,మాధవరెడ్డి, శ్రీనివాసులు నాయకులు ఉన్నారు.



# సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికుల నిరసన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి త్రాగునీటి సరఫరా కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో గల పంపు హౌస్ వద్ద చేపట్టిన నిరసన దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతన బకాయిలు, పిఎఫ్, ఈ ఎస్ ఐ అమలు చేయాలని నినాదాలు ఇచ్చారు. వీరి నిరసన దీక్షకు స్వచ్ఛ భారత్, సిఐటియు జిల్లా కార్యదర్శి పెనుకొండ రమేష్ మద్దతుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఆరవ రోజుకు చేరుకున్న ప్రభుత్వం కానీ, అధికారులు కానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. చేసిన పనికి వేతనాలు ఇమ్మని అడుగుతున్నారే తప్ప కార్మికులు ఉచితంగా ఇమ్మని అడగలేదు అన్నారు. ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే అన్ని ప్రజా సంఘాలు ఏకమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పైపల్లి గంగాధర్, త్రాగునీటి సరఫరా కార్మికుల యూనియన్ నాయకులు రమేష్, మధు, ప్రభు, వెంకటేష్, శ్రీనివాస్, సత్యం, రఘు, చంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.



# సదాశివన్ కాలనీలో వెలగని వీధి దీపాలు

## - రాత్రి వేళల్లో అంధకారంలో కాలనీ ప్రజలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ సదాశివన్ కాలనీలో వీధి దీపాలు గత కొన్ని రోజులుగా వెలగడం లేదు. దీంతో రాత్రి వేళ కాలనీలో అంధకారం నెలకొంది. ముఖ్యంగా ఈ కాలనీ చెక్‌డ్యామ్‌కు దగ్గర ఉండటంతో నీటి నుంచి పురుగులు, పాములు, ముళ్ల పొదళ్లు, చెత్త చెదారం ఎక్కువ పెరిగిపోవడంతో రాత్రి వేళ వీధి దీపాలు వెలగకపోవడంతో తేళ్లు, విషపురుగులు ఇళ్లల్లోకి వస్తున్నాయని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పంచాయితీ అధికారులు స్పందించి కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# కడుపు తొలగించి మహిళ ప్రాణాలు కాపాడిన కిమ్స్ సవీర వైద్యులు

## - కడుపులో క్యాన్సర్.. విజయవంతంగా చికిత్స - తక్కువ ఖర్చుతో చేసిన కిమ్స్ సవీరా వైద్యులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కడుపులో క్యాన్సర్ వచ్చి, మొత్తం కడుపునే తొలగించాల్సిన పరిస్థితి వస్తే ఎంత కష్టంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అలాంటి సంక్లిష్టమైన కేసు అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డాక్టర్ ఎన్. మహ్మద్ షాహిద్ తెలిపారు. “అనంతపురం జిల్లా సెట్టూరు మండటం యాటకల్ గ్రామానికి చెందిన 50 ఏళ్ల గొల్ల చిక్కమ్మ అనే సాధారణ గృహిణికి చాలా కాలం నుంచి ఆకలి లేకపోవడం, అన్నం తినకపోవడం, విపరీతమైన గ్యాస్ సమస్య ఉండటంతో ఆమె కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడకు వచ్చేసరికి ఆమె కేవలం 30 కిలోల బరువు మాత్రమే ఉన్నారు. ముందుగా ఆమెకు ఎండోస్కొపీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్, సీటీ స్కాన్ లాంటి పరీక్షలు చేయగా, ఆమెకు కడుపులో క్యాన్సర్ ఉన్నట్లు తేలింది. దాంతో ఆమెకు శస్త్రచికిత్స చేసి, కడుపు భాగం మొత్తం తొలగించాల్సి వచ్చింది. దాంతోపాటు లింఫ్‌నోడ్స్ కూడా తీసేశాము. శస్త్రచికిత్స చేసిన తర్వాత తొలగించిన భాగాన్ని బయాప్సీ పరీక్షకు పంపగా.. ఆమెకు రెండో దశ క్యాన్సర్ ఉన్నట్లు తెలిసింది. పూర్తిగా కడుపు భాగాన్ని తొలగించడంతో చిన్న పేగులను ఆహారనాళానికి కలపాల్సి వచ్చింది. కడుపు మొత్తం తీసేయడం వల్ల ఇక ఆమెకు రేడియేషన్ గానీ, కీమోథెరపీ గానీ ఇవ్వాల్సిన అవసరం రాలేదు. ఎలాంటి సమస్యలు లేకపోవడంతో వారం రోజుల తర్వాత ఆమెను డిశ్చార్జి చేశాం.గ్యాస్ట్రిక్ క్యాన్సర్లు ప్రపంచవ్యాప్తంగా చాలా సంక్లిష్ట సమస్యగా ఉన్నాయి. అత్యధికంగా వ్యాపించే క్యాన్సర్లలో ఐదో స్థానం, క్యాన్సర్ సంబంధిత మరణాల్లో మూడోస్థానం వీటిదే. ఏడాదికి ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల కొత్త కేసులు వస్తున్నాయి. అందువల్ల వీటికి సమర్థమైన చికిత్సా పద్ధతులు పాటించాలి. మొత్తం గ్యాస్ట్రిక్ క్యాన్సర్లలో 50% నుంచి 80% వరకు అడ్వాన్స్‌డ్ గ్యాస్ట్రిక్ క్యాన్సర్లు ఉంటున్నాయి. కానీ, ఇవి వచ్చినవారిలో సుమారు 35% నుంచి 51% మంది కెమోథెరపీకి స్పందించడం లేదు, 15% మందికి కణితులు పెరుగుతున్నాయి. ఇలాంటి వాటికి అవసరాన్ని బట్టి కెమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యునోమాడ్యులేటరీ మందులు ఇచ్చి చికిత్సలు చేయాలి. ఇవి కూడా రోగుల పరిస్థితిని బట్టి ఎవరికి కావల్సినట్లు వారికి ఇవ్వాలి. దీనివల్ల చికిత్సలో సమర్థత పెరుగుతుంది. చాలా కాలం నుంచి ఆహారం తీసుకోని రోగులకు ఇలాంటి శస్త్రచికిత్సలు చేయడం చాలా కష్టం. కానీ, కిమ్స్ సవీరా ఆస్పత్రిలోని మెడికల్ ఆంకా లజిస్ట్. విష్ణుప్రియాంక, ఇతర విభాగాలకు చెందిన వైద్య బృందం మొత్తం ఈ కేసును సవాలుగా స్వీకరించి, విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తిచేసింది. కడుపు భాగం తొలగించి, ఆహార నాళాన్ని చిన్న పేగులతో కలపడం వల్ల భవిష్యత్తులో ఆహారం మాత్రం కొద్దికొద్దిగా తీసుకోవాల్సి ఉంటుంది. తక్కువసార్లకు బదులు ఎక్కువసార్లు, కొంచెం కొంచెంగా తీసుకుంటూ ఉండాలి. దాంతో పాట జీవితాంతం పోషకాహార సప్లిమెంట్లు, కాల్షియం కూడా ఉప యోగించాలి” అని డాక్టర్ ఎన్. మహ్మద్ షాహిద్ తెలిపారు. పెద్ద పెద్ద నగరాల్లో దాదాపు రూ.5 లక్షల నుంచి 7 లక్షల వరకు ఖర్చయ్యే ఈ శస్త్రచికిత్సను అనంతపురం కిమ్స్ సవీరా ఆస్పత్రిలో కేవలం రూ. 1.5 లక్షలకే పూర్తి చేయడం మరో విశేషం. అనంతరం కిమ్స్ సవీర సీఇఓ. పి. శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న జీవిన శైలిలో భాగం గా అన్ని రకాలకన్నా.. ఎక్కువున్న ఉన్న జబ్బుల్లో క్యాన్సర్ రెండు, మూడు స్థానాల్లో ఉంటుంది. లైఫ్ స్టైల్ వ్యాధుల తర్వాత ఈ క్యాన్సర్ ఉందన్నారు. ఇప్పుడు క్యాన్సర్ కూడా చికిత్స చేసి వైద్యు లు రోగుల ప్రాణాలు కాపాడుతున్నారు. అనంతపురం జిల్లా సెట్టూరు మండటం యతకల్ గ్రామానికి చెందిన రోగి గొల్ల చిక్కమ్మ మా ట్లాడుతూ మేము కర్నాటకలోని అనేక ఆస్పత్రులను తిరిగాం, కానీ ఎక్కడ కూడా మాకు సరైన వైద్యం చేయలేదు. కిమ్స్ సవీర వచ్చిన తర్వాత డాక్టర్లు మాకు మంచి వైద్యం అందించి చనిపోతా అనుకున్న నన్ను బ్రతికించారు. డాక్టర్లకు, హాస్పిటల్ యాజమాన్యానికి రుణపడి ఉంటాం.

# నాలుగు నెలలుగా జీతాలివ్వకపోతే ఎలా బతకాలి?

## -ఫోన్లు చేస్తే ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ మేనేజర్లు స్పందించడం లేదు - డిటిడబ్ల్యూవోకు సెక్యూరిటి గార్డుల వినతి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా గిరిజన గురుకుల పాఠశాలల్లో ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ కింద సెక్యూరిటిగార్డులుగా పనిచేస్తున్న మాకు నాలుగు నెలలు వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఏజెన్సీ నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయించాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డిటిడబ్ల్యూవో) రామాంజినేయులుకు జిల్లా వ్యాప్తంగా గిరిజన గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సెక్యూరిటి గార్డులు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఐదు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో దాదాపు 15 మంది సెక్యూరిటి గార్డులు ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ కింద పనిచేస్తున్నామన్నారు. ప్రతి నెల రూ.8,000 వేతనం ఇస్తూ, మరో రూ.1700 ఫిఎఫ్ జమ చేస్తున్నామని, ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారన్నారు. అయితే జీతాలు కూడా నాలుగు నెలలుగా ఇవ్వకపోవడంతో అప్పులు చేసుకుని పిల్లలను చదివించుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్నామని, కనీసం వినాయక చవితికి జీతాలు ఇవ్వకపోవడంతో పండుగ పూట పిల్లలకు కొత్త



బట్టలు కొనివ్వలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల కోసం ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ జిల్లా మేనేజర్లకు ఫోన్ చేస్తే కనీసం స్పందించడం లేదని డిటిడబ్ల్యూవోకు వివరించారు. డిటిడబ్ల్యూవో రామాంజినేయులు స్పందిస్తూ ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ నిర్వాహకులతో పిలిపించి త్వరలోనే పెండింగ్ జీతాలు మంజూరు య్యేలా మాట్లాడిస్తామని సెక్యూరిటిగార్డులకు తెలియజేశారు.

# ఎద్దు దాడిలో వృద్ధుడు మృతి

డి హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పాతహడగలి గ్రామానికి చెందిన హనుమంతప్ప (70) సోమవారం సాయంత్రం సమయంలో, వారి పొలంలో అతని భార్య గంగమ్మ, కూతురు, కొడుకు తో కలిసి వరినాట్లు నడుతుండగా, పొలం గట్టున ఎద్దులను తీసుకొని మేపడానికి వెళ్తుండగా, ఎద్దు హనుమంతప్పను తలతో గుద్ది కాళ్లతో తొక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడని కొడుకు బసవరాజు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.



# ఆత్మహత్యలను నివారిద్దాం..

## - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆత్మహత్యలను నివారిద్దమని అనంత పురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సైకియాట్రిక్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మహత్య ల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మెడికల్ కళాశాల, సైకియాట్రిక్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నగరం లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైకియాట్రిక్ విభాగం వైద్యులు శారద, అనిల్ కుమార్, వరదారాజులు నేతృత్వం లో కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 40 సెకెండ్లకు ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల తరువాతి స్థానం ఆత్మహత్యలే నని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పూర్తిగా నివారించాలని ప్రజలలో అవగాహన అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

## - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రకాశం జిల్లా సహకార శాఖలో డిప్యూటీ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహి స్తున్న పోలిశెట్టి రాజశేఖర్‌పై దాడి చేయడం సరైనది కాదని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకాశం భవన్ అన్నా క్యాంటీన్ దగ్గర్లో అధికారి పోలిశెట్టి రాజశేఖర్ కళ్ళల్లో కారం కొట్టి, కర్రలతో పాశవికంగా దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి చేసిన వారు ఎంతటి వారైనా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా శిక్షించాలన్నారు. ఉద్యోగుల రక్షణ కోసం చట్టం తీసుకురావాలని విజయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.

# చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

## -ఏపీ రజకవృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య

**అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ సాగించిన పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని తమ హక్కుల కోసం పోరాడాలని ఏపీ రజకవృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నగర శివారులోని చాకలి ఐలమ్మ కాలనీలో వర్ధంతిని రజక వృత్తిదారుల సమాఖ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ప్రజల హక్కుల కోసం తిరుగుబాటు చేసి తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక చాకలి ఐలమ్మ విరోచిత పోరాటం సాగించిందని కొనియాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు 4,000 మంది ప్రాణాలర్పించారని, తెలంగాణ విముక్తి జరగాలని ఆ పోరాటంలో చాకలి ఐలమ్మ తిరుగుబాటు జండా ఎగిరేసిందన్నారు. రజాకారులకు వ్యతిరేకంగా పోరాటం లో పాల్గొని ప్రాణాలు అర్పించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన



కార్యదర్శి సివి హరి కృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షుడు నాగప్ప, నగర అధ్యక్షులు టిసి భూషణ, బికేస్ మాజీ ఉప సర్పంచ్ సివి లలిత,గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, పాండు,కార్యదర్శి వీరాంజి ,ఐలమ్మ కాలనీ నాయకులు సంజీవులు, లక్ష్మీనారాయణ ,చిన్న నారాయణ స్వామి, శీనా, నరేష్ ,మారుతి పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకుల ధర్నా



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 153-ఎ ప్రభుత్వ భూ మిలో గత కొంతకాలం క్రితం సిపిఐ ఆధ్వర్యంలో బోర్డు నాటి అక్కడే గుడి సెలు వేశారు. సోమవారం గ్రామ విఆర్ఓ, వీఆర్ఏ ఆ బోర్డును తొలగించా రని సిపిఐ నాయకులు బాధితులు తహ సిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భం గా సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో దశా బ్దాలుగా భూ పోరా టం చేస్తున్న నిరుపే దలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే గ్రామంలో పలు సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన కూడా అధికారులు పట్టించుకోవడంలేదని నిరుపేదలు ఈ భూమి లో నివాసం ఉంటా మంటే ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఆ భూమిలో నివే శనస్థలాలైన మంజూరు చేయండి లేకుంటే మమ్మలను జైలుకైనా పంపండి అంటూ వాపోయారు. బోర్డు తొలగించిన వీఆర్ఏ వీఆర్వోలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శోభా సువర్ణమ్మ కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, ములకలచెరువు సిపిఐ మండల కన్వీనర్ అంజనప్ప, చౌడప్ప యాదవ్, ఇక్బాల్, కరిముల్లా, రవి, రెడ్డప్ప, ఆనంద్ కుమార్, నరసిం హులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డుకు మట్టి తోలించిన ఆవుల కృష్ణయ్య



గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండలం పరిధిలోని మర్తాడు గ్రామం రహదారి గుంతలు గుంతలు ఉండడంతో మంగళవారం అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య తన సొంత నిధులతో రహదారి గుంతలను మట్టిని టిప్పర్లతో తోలించి గుంతలను జెసిబి తో గుంతలకు మట్టి వేయించారు . అలాగే ఇరువైపులా ఉన్న ముళ్లపదలను తొలగించారు. ఈ సందర్భంగా ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. తన సొంత ఖర్చుతో ఉచితంగా 10 ట్రిప్పుల మట్టిని తోలడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో. పార్లమెంట్ అధికార ప్రతినిధి గోసుల సుబ్బయ్య. మాజీ మండల కన్వీనర్ గోరకాటి వెంకటేష్. మండల ఐటీడీపీ అధ్యక్షులు మదమంచి శ్రీధర్. క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల శ్రీనివాసులు. యూనిట్ ఇంచార్జ్ పాల్ డైరీ వెంకటేష్. మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బూడిద కృష్ణప్ప.వార్డ్ నెంబర్ రాము. నల్లని తాతయ్య. గ్యాస్ ఎల్లప్ప. తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వరద బాధితులకు ఎమ్మెల్యే దగ్గుపాటి రూ.10లక్షల సాయం

**– ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్ అందజేసిన ఎమ్మెల్యే – దగ్గుపాటిని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత 8రోజులుగా విజయవాడలో వరదలతో అల్లాడుతున్న బాధితులకు తన వంతు సాయంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 10లక్షల రూపాయల సాయం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన స్వయంగా కలిసి చెక్ అందజేశారు. ఇప్పటి విజయవాడలో బాధితులకు సాయం అందిస్తున్న దగ్గుపాటి కలెక్టరేట్ లో ఉన్న చంద్రబాబును కలిశారు. బాధితులకు 10లక్షల రూపాయలు సాయం చేయడంపై ఎమ్మెల్యే దగ్గుపాటిని చంద్రబాబు అభినందించారు. అలాగే ప్రస్తుతం బాధితులకు అందిస్తున్న సహాయ సాకారాలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గం నుంచి వివిధ వర్గాల వారు పెద్ద ఎత్తున సాయం అందిస్తున్నారని వివరించారు. తమ బృందం కూడా రెండు రోజులుగా విజయవాడలోనే ఉన్నట్టు తెలిపారు. అనంతపురం నగరంలో వ్యాపార ఇతర వర్గాల వారు బాధితులకు సాయం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి..



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఘనంగా కుమ్మరపేట ధోబి ఘాట్ నందు వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. రజక సం ఘం అధ్యక్షులు జివి. రమణ , జిల్లా నాయ కులు నారాయణ, ఉపాధ్యక్షులు కుమ్మ రపేట రవి ఆధ్వ ర్యంలో మంగళవారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలువేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా నాయకులు జివి రమణ మాట్లాడుతూ తొలితరం భూ పోరాటాల ఉద్యమ నాయకురాలు ఐలమ్మని కొనియా డారు. దొరల పెత్తనాన్ని ఎదిరించి తరిమికొట్టి వీర వనితిగా పేరు తెచ్చు కుందన్నారు.తొలి భూ పోరాటంలో నాంది పలికి దొరలపై విజయం సాధించని ఆమె చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్రజా భూ పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని మంగ ళవారం 39 వర్ధంతి వేడుకలు తలుపుల మండల కేంద్రంలో ఘనంగా జరుపుకు న్నామన్నారు.ఈ సందర్భంగా నా యకులు మాట్లా డుతూ రజకులకు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిం చాలని సూచించారు. అలాగే రజకులకు దోబీ ఘాట్లు నిర్మించి అక్కడ బోర్లు వేయాలని కోరారు. కొన్ని చోట్ల దోబీ ఘాట్ వద్ద బోరు మర మ్మత్తులో రావడంతో అధికారులు నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకుపో వడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రజకులకు దోబీ ఘాట్ ను మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో నాగేంద్ర, పురుషోత్తం, రాంప్ర సాద్,రాజు, వెంకట రమణ, ఆంజనే యులు, నారాయణ, వెంకటేష్ ,నారాయణ, వెంగముని, అంకల్, బోగాది, బాబు, శివశంకర్ ఆంజనే యులు, రమణ, ఓబులమ్మ పార్వ తమ్మ జీ రవణమ్మ , వెంకట లక్ష్మమ్మ శివమ్మ,దేవి, స్వాతి, సాలెమ్మ వెంకటలక్ష్మి మ్మ పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తుల అరెస్టు



యాడికి, మేజర్ న్యూస్ : మంగళవారం తెల్లవారుజామున 05:00 గంటల సమయంలో యాడికి సీఐ ఎం ఈరన్న తన సిబ్బందితో రాత్రి పూట దొంగతనాలు జరగకుం డా నైట్ పెట్రోలింగ్ చేస్తుండగా వాగ్దేవి కాలేజీ వద్ద అనుమానస్ప దంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను తన స్వాదీనంలోకి తీసుకొని విచారించగా వారు పామిడి గ్రామము మరియు మండలము బెస్త వీధికి చెందిన దేరంగుల వీరయ్య, ముదిగుబ్బ మండలము, ఎనుముల వారి పల్లి గ్రామం, ప్రస్తుతం వద్దే వీధి పామిడి గ్రామము మరియు మండలంకు చెందిన మంకముతక శ్రీనివాసులు, అని తెలిసింది. వారిని సోదా చేయగా వారి వద్ద 07 స్పానర్ లు, 03రించులు, 04 బిట్లు, 03 ఎల్ బిట్లు, ఒక కొవ్వొత్తి మరియు ఒక అగ్గిపెట్టే ఉన్నాయని, అంతట వారు ఏదైనా పట్టదగిన నేరం చేస్తారనే ఉద్దేశ్యంతో సీఐ వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చేయడం జరిగింది. వారిని ముందు చర్య నిమిత్తము ఎమ్మార్వో ఎదుట హాజరుపరిచి బైండోవర చేయడం జరిగిందని సీఐ తెలిపారు. మీ ఏరియాలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్న వెంటనే డైల్ -100 కు గాని, యాడికి పోలీసు వారికి గాని తెలపాలన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

**– బాధితుని కుటుంబానికి రూ. 85వేలు ఆర్థికసాయం**

పామిడి, మేజర్ న్యూస్ : పాఠశాలకు వచ్చామా.. పాఠాలు చెప్పామా.. వెళ్లిపోయామా అనుకోకుండా పాఠశాలలో ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన ఓ భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి ఉపాధ్యాయ బృందం మానవత్వంతో ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. స్థానిక టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో మంగళవారం విద్యుద్ఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు రవి మృతి చెందడంతో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది రూ.80వేలు, ఎంఈఓ జయానాయక్ రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వరద బాధితులకు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి సహాయం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడ భవానిపురం 40 డివిజన్లో వరద ముంపు బాధితుల ఇళ్లకు వెళ్లి జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి నిత్యవసర సరుకులు, కూరగాయలు అందించారు. వారి స్థితిగతులను తెలుసుకొని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత విమర్శలు తగదు

కదిరి టౌన్, మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ వరద బాధితులు ఆదుకునేందుకు నిరంతరం శ్రమిస్తుంటే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేయడం తగదని జీవి హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాంప్రసాద్ నాయక్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన వల్లే నేడు విజయవాడ నీట మునిగిందని ఆరోపించారు. తాను జగన్మోహన్ రెడ్డి పై మాట్లాడిన తీరును గోరంట్ల వైసీపీ నాయకుడు జయరాం నాయకులు తనను దూషించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. సమాజంలో ఎవరినైనా తప్పులను ఎత్తి చూపుతూ మాట్లాడవచ్చని వ్యక్తిగత దూషణలు తగదని పేర్కొన్నారు.

# మోడల్ కాలనీలో ఘనంగా వినాయక ఉత్సవాలు



హిందూపురం మేజర్ న్యూస్ :-పట్టణంలోని మోడల్ కాలనీ లో (12 వార్డ్) వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక 12వ వార్డ్ కౌన్సిలర్ రహమత్ బీఎంతో దృఢ సంకల్పంతో వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహిం చారు.భక్తాదుల సమక్షంలో వినాయక ఉత్సవాల్లో పాల్గొని తమ భక్తిని చాటుకు న్నారు. ఈ సందర్భంగా వినాయక సేవా సమితి సభ్యులు చే కౌన్సిలర్ రహమత్ బీకి పండ్లు ఫలాలు అందించి ఘనం గా సన్మానం చేశారు. రహమద్ బీ ఉత్సవాల్లో పాల్గొని సంతృప్తిని వ్యక్తం చేశారు.

# సరిత హత్య కేసు 3 రోజుల్లో ఛేదింపు

- ఒకరి అరెస్టు... హత్యకు ఉపయోగించిన కొడవలి, బైకు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం
- జిల్లా ఎస్పీ  పి.జగదీష్ ఆదేశాల మేరకు రంగంలోకి ప్రత్యేక బృందాలు
- మీడియాకు వివరాలు వెల్లడించిన ఇటుకలపల్లి సిఐ..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన సరిత హత్య కేసును పోలీసులు మూడు రోజుల్లో ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన కొడవలి, బైకు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ  పి.జగదీష్ ఆదేశాల మేరకు ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. గుమ్మఘట్ట మండలం జె.వెంకటంపల్లికి చెందిన తిప్పేస్విమిని అరెస్టు చేశామని సి.ఐ చెప్పారు. మూడ్రోజుల కిందట ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలోని టోల్ ప్లాజా సమీపంలోని పొలాల్లో సరిత హత్యకు గురైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అరెస్టయిన నిందితుడే ఈ హత్యకు పాల్పడ్డాడన్నారు. ఇతను ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ జీవిస్తున్నాడు. వివాహం కూడా అయ్యింది. అయితే ఇతనికి గుమ్మఘట్ట మండలం శిరిగేదొడ్డికి చెందిన సరితతో పరిచయం ఉంది. సరిత అనంతపురంలో ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ స్థానిక ఆదిమూర్తినగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. తరుచూ సరితను ప్రేమించమని ఫోన్ ద్వారా అడగటం... అందుకు నిరాకరించడంతో ఆ అమ్మాయిపై కసి పెంచుకున్నాడు. ఈనెల 7 వ తేదీ స్వగ్రామం నుండీ అనంతపురం బయలుదేరిన సరితను ఆత్మకూరు వద్ద బలవంతంగా దింపుకుని తన బైకులో ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలోని టోల్ ప్లాజా సమీపంలోని పొలాల్లోకి తీసికెళ్లాడు. అక్కడ కూడా మరోసారి తనను ప్రేమించమని అడిగాడు. అందుకు నిరాకరించడంతో అదే



అదునుగా భావించి వెంట తెచ్చుకున్న వేట కొడవలితో నరికి చంపి పరారయ్యాడు. అమ్మాయి హత్య కేసును తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ  పి.జగదీష్ ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో 2 ప్రత్యేక బృందాలు రంగంలోకి దింపారు. పక్కా రాబడిన సమాచారంతో సి.ఐ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో



మంగళవారం మధ్యాహ్నం గుమ్మఘట్ట మండలం బేలోడు సమీపంలో తిప్పేస్వామిని అరెస్టు చేశారు. సి.ఐ తో పాటు కేసు ఛేదింపునకు కృషి చేసిన సిబ్బంది అనిల్, హాతీక్, నల్లప్ప , తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.